క్లుప్తంగా

స్వచ్ఛభారత్‌తోనే ఆరోగ్యం

నెల్లికుదురు : మన పరిసర ప్రాంతాలను స్వచ్ఛ భారత్‌తో పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంత మైన జీవితం గడుపొచ్చని ఎస్‌బీఐ మేనేజర్ పర్వతం రాజేష్ అన్నారు. మండలంలోని మద నతుర్తిలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో శనివారం సర్పంచ్ కొమ్ము అనిల్, బ్యాంకు అధికారుల తో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో చెత్తచెదారం లేకుండా శుభ్రపరిచి మొక్కలు నాటారు. కార్యక్రమం లో ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్లు రవిందర్, శేఖర్, క్యాషియర్ సీతాలక్ష్మి, పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



కురవి: మండలంలోని నారా యణపురం గ్రామానికి చెం దిన సిలవేరి సాయమ్మ (105) వృద్ధురాలు శని వా రం మృతి చెందింది. మృతురాలికి ఒక కుమార్తె ఉంది. సాయమ్మ కుమార్తెకు నలుగురు కొడు కులు, ఒక కూతురు ఉంది. వారి సంతానం 12 మంది మునిమనువల్లు, 10 మంది మునిమ నుమరాళ్లు ఉన్నారు.

కూలి రేట్ల పెంపు

గార్ల: పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణం గా సుతారి మేస్త్రీ, కూలీల రేట్లు పెంచుకున్నట్లు సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో యజమానులు, మేస్త్రీల మధ్య చర్చ లు జరిగిన అనంతరం కూలీ రేట్లు పెంచుకు న్నారు. గత 4 రోజులుగా కూలీ రేట్లు పెర గాలని మేస్త్రీలు, కూలీలు సమ్మె చేస్తున్నారు. ఎట్టకేలకు సుతారి మేస్త్రీకి రోజు కూలీ రూ.750, కూలీకి రూ.550 చెల్లించాలని నిర్ణ యించుకున్నట్లు ఆయన తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

డోర్నకల్ : మోడల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసు కోవాలని ప్రిన్సిపాల్ కృష్ణభాను కోరారు. శనివారం మోడల్ స్కూల్‌లో ఆమె విలేకరుల తో మాట్లాడుతూ 2023–24 విద్యా సంవత్స రంలో 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి ఆన్ లైన్ ద్వారా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఎన్నిక

కురవి: తెలంగాణ యాదవ మహాసభ కోఆర్డినేటర్‌గా మండలంలోని బలపాలకు చెం దిన ఎల్లావుల ఉపేందర్‌యాదవ్‌ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు, గౌరవ అధ్యక్షుడు నేతుల వెం కన్నయాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీప్‌యాదవ్, పెరుగు వేణుమాధవ్ లు శనివారం తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు సంకు రాజీనామా

బయ్యారం: బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతి నిధి సంకు సత్తిరెడ్డి తన పదవికి, పార్టీకి రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంత కాలంగా పార్టీలో కొందరు నాయకులు వ్యవ హరిస్తున్న తీరు నచ్చక పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

'సెలవుదినంగా ప్రకటించాలి'

బయ్యారం: బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని సేవాలాల్‌సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవినాయక్ డిమాండ్ చేశారు. సమావే శంలో నాయకులు చిలకమ్మ, అరుణ, వనిత, జ్యోతి, రాధ, స్రవంతి పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



కేసముద్రం: విద్యార్థులకు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని శ్రీవివేకవ ర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాం తంగౌడ్ అన్నారు. హైస్కూల్‌లో గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు.

పాఠశాల ఏర్పాటు చేయాలి

తొర్రూరు : బాలికలకు ప్రత్యేక పాఠశాల ఏర్పా టు చేయాలని తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కార వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరా వు కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట అఖిలపక్ష నాయకులు ఆం దోళన చేపట్టారు. హైస్కూల్‌లో హెచ్‌ఎం వెంక టేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కో కన్వీనర్లు కొత్తపల్లి రవి, బొల్లం అశోక్, ప్రతినిధులు పాల్గొన్నారు.

సేవలను గుర్తించాలి

గార్ల: ప్రభుత్వం తమ సేవలను గుర్తించి, రెగ్యులర్ చేయాలని సెకండ్ ఏఎన్‌ఎంలు డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఏఎన్ ఎంలు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా విధులు నిర్వహి స్తున్నా నేటికీ ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. పార్వతి, జయ, సునిత, శాంతాబాయి, సడాలి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ అభివృద్ధికి కృషి

● ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

గార్ల : సీహెచ్‌సీ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అన్నారు. శనివారం ఆమె ఆస్పత్రిని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ సీహెచ్‌సీలో శస్త్రచికిత్స లకు అవసరమయ్యే వైద్య పరికరాల కొనుగోలు కోసం సీడీపీ నిధుల నుంచి రూ.30 లక్షలు ఇస్తు న్నట్లు ప్రకటించారు. రూ.5 కోట్లు వెచ్చించి మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రిలో అన్ని సౌకర్యాల తో నిర్మించామన్నారు. ఆరు నెలల క్రితం ఈ ఆసుప త్రిని వైద్యవిధాన పరిషత్‌లోకి అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేయగా అప్‌గ్రేడ్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 50 శా తం స్పెషలిస్టు వైద్యులు విధులు నిర్వహిస్తున్నారని, వైద్య పరికరాలు రాగానే స్పెషలిస్ట్ వైద్యులచే శస్త్రచికి త్సలు కొనసాగుతాయని పేర్కొన్నారు. త్వరలో జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్‌ను పిలిపించి ఆసుప త్రి భవనాన్ని ప్రారంభిస్తామని ఆమె వెల్లడించారు. అనంతరం ఆసుపత్రిలో పోస్టుమార్టం గది, నిర్మా ణంలో ఉన్న ఆక్సిజన్ ప్లాంటును పరిశీలించారు. పూర్తిస్థాయి వైద్యులు నియామకమైన తర్వాత పోస్టు మార్టం సైతం గార్ల ఆసుపత్రిలో నిర్వహించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

కంటివెలుగు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

గార్లలో కొనసాగుతున్న రెండవ విడత కంటివెలుగు కేంద్రాన్ని ఎమ్మెల్యే హరిప్రియ సందర్శించారు. శిబిరంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, ధరావత్ సక్రు, మోతీలాల్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కార్య దర్శి పి రాధాకృష్ణ, జిల్లా సూపరింటెండెంట్ బి.వెం కట్రాములు, గార్ల సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మహిరాజ్, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ చైతన్య, డాక్టర్ హనుమంతరావు, ఎం భాస్కర్, గణేష్, శ్రీనివాస్, ఎం.రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో నాటుకోళ్ల పంపిణీ

దంతాలపల్లి : స్థానిక బాలవికాస సాంఘిక సేవా సంస్థ కార్యాలయంలో బాలవికాస సంస్థ దంతాల పల్లి సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య శనివారం 200 నాటుకోళ్లు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రం గాల్లో ముందుండాలని వారు తమ కుటుంబాలను పోషించడానికి ఆర్థికంగా చైతన్యంపర్చడానికి ఇలాంటి చిన్న వ్యాపారాలు ఎంతగానో తోడ్పాడు తాయని పేర్కొన్నారు. బాలవికాస వ్యవస్థాపకు రాలు బాలాథెరిస్సా జింగ్రాస్ ఆధ్వర్యంలో మహి ళాభివృద్ధి, జలవృక్షం, పర్యావరణ, విద్యా, రైతు, వితంతు వికాసం తదితర కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. కార్యక్రమంలో శోభారాణి, స్వర్ణలత, యాకలక్ష్మి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మోటార్ల సామగ్రి స్వాధీనం

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరిధిలో సర్‌చార్జ్ బకాయిలు చెల్లించని పలువురు రైతుల వ్యవసాయ బావుల వద్ద శనివారం విద్యుత్ అధికారులు దాడులు నిర్వహించి విద్యుత్ మోటార్ల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్ర మంగా విద్యుత్ కనెక్షన్‌లు తీసుకున్న బావులను గుర్తించి, మోటార్ చిప్పలు, స్టాటర్‌లను స్వాధీనం చేసుకున్నారు. యాసంగి సాగు మొదలవుతున్న దశలో అధికారులు ఇలా దాడులకు పాల్పడటం సరికాదని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీల ప్రతిభపై ఉక్కుపాదం



బ్రాహ్మణపల్లిలో మాట్లాడుతున్న రామయ్య

గూడూరు: ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులపై ఉక్కు పాదం మోపే ప్రయత్నాలు చేస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య ఆరో పించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం సంఘం బాధ్యులు మేడ వసంత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం చేప ట్టబోయే ప్రమోషన్లలో ఆడక్వసి అనే పదాన్ని ఎం దుకు వాడుతున్నారని ప్రశ్నించారు. నియామక సమయంలో ఓపెన్ సెలెక్ట్ కాబడిన ఎస్సీ ఎస్టీ అభ్య ర్థులకు ఓపెన్‌లోనే రిజర్వేషన్ కేటగిరీలో ప్రమోషన్ కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ నిష్పత్తి 15 శాతం పరిమితం చేసి వారి ప్రతిభను వాడుకుం టున్నారన్నారు. ఇప్పటికైనా జీఓ నంబర్ 317తో జరిగిన అన్యాయాన్ని సవరించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో రజిత, మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, విజయ, శ్రీలత, శ్రీదే వి, రాధా, లక్ష్మి, సరిత, అర్చన, సంధ్యారాణి తదిత రులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలి

మహబూబాబాద్ రూరల్: విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడేతత్వం అలవర్చుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.సురేష్ అన్నారు. జిల్లా న్యాయసేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం చట్టాలపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సురేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతస్థా నాల్లో స్థిరపడి తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయు లు, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మం చిపేరు తీసుకురావాలన్నారు. చట్టం అంటే నిబం ధన అని, ప్రతి విద్యార్థి మహిళల రక్షణకు సంబం ధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. బాల్య వివాహాలు నేరమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వివరించారు. ఎవరైన సరే చట్టాలకు లోబడి నిర్ణ యాలు తీసుకోవా లని సూచించారు. నేటి ఆధు నిక సాంకేతిక యుగంలో విద్యార్థులు ఆత్మరక్షణ, అన్ని రకాల అంశాలపై అవగాహన కలిగి ఉండా లని సూచించారు. సమావేశంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్రీవాణి, ఉపాధ్యాయురాలు శ్యామలదేవి, ప్యానల్ న్యాయవాదులు పాష, శ్రీనివాస్‌స్వామి, టౌన్ ఎస్సై దీపికా, హెడ్‌కానిస్టేబుల్ సంపత్‌రెడ్డి, పీసీలు రాంబాబు, నరేష్ పాల్గొన్నారు.

మట్టిపోసి గుంతలు పూడ్చారు

సాక్షి ఎఫెక్ట్..

చిన్నగూడూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి వెళ్లే దారి అధ్వా న్నంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్ర వారం సాక్షిలో 'ఆరోగ్య ఉపకేంద్రం దారి అధ్వాన్నం' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అధికారులు వెంటనే తాత్కాలికంగా మట్టిని పోసి గుంతలు లేకుండా పూడ్చారు. దీంతో ప్రజల రాక పోకలకు ఇబ్బంది లేకుండా మారింది. అధికారులు స్పందించి రోడ్డుకు కల్వర్ట్ శాశ్వత నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



గుంతలు పూడ్చిన రోడ్డు

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



అరుణ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్ : జమాండ్లపల్లి గ్రామ శివారు బ్రిడ్జి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెం దిందని రూరల్ ఎస్సై సీహెచ్.అరుణ్‌కుమార్ శనివారం తెలిపారు. డోర్నకల్ మండలంలోని మన్నెగూడెంకు చెందిన బానోత్ అరుణ(37), ఆమె కుమారుడు సతీష్ బయ్యారం మండలం బాలాజీపేట శివారులోని త్రిత్రితండాలోని బంధు వుల ఇంట్లో జరిగిన ఫంక్షన్‌కు హాజరయ్యారు. ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణంలో మన్నె గూడెంకు వస్తుండగా జమాండ్లపల్లి మున్నేరు వాగు బ్రిడ్జిపై వాహనం అదుపుతప్పి పడిపోవడం తో అరుణకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ నుం చి హైదరాబాద్‌లోని ఓ ప్రై వేటు ఆసుపత్రికి తర లించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి ఆమె మృతి చెందింది. మృతురాలి తమ్ముడు భీమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

మానుకోట రైల్వే క్వార్టర్స్‌లో చోరీ

మహబూబాబాద్ రూరల్ : స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వేక్వార్టర్స్‌లో 32 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయని టౌన్ ఎస్సై విజయ్‌రాంకుమార్ శనివారం రాత్రి తెలి పారు. రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న రైల్వే ఉద్యోగి తాటికొండ పద్మ విధి నిర్వహణలో భా గంగా ఉదయం గోల్కొండ రైలు ద్వారా కేసము ద్రంకు వెళ్లింది. సాయంత్రం అదే రైలులో ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉం డడాన్ని గమనించి చోరీ జరిగినట్లు గుర్తించింది. పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు, క్లూస్‌టీం బృందం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు.

రిమాండ్‌కు తరలింపు

దంతాలపల్లి : మండలం బొడ్లాడలో గత సంవ త్సరం అక్టోబర్ 19న మేకల సుష్మశ్రీ (25) అత్తా రింటి వేధింపులు తాళలేక గడ్డి మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడింది. మృతురాలు తండ్రి తొర్ర సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్న దంతాలపల్లి పోలీసులు విచారణ జరిపారు. శనివారం అత్తలు మేకల ఇందిరమ్మ, కేతమ్మ మా మ భిక్షం, భర్త మేకల సుధాకర్‌ను కోర్టులో హాజ రు పర్చి తొర్రూరు డీఎస్పీ రఘు ఆదేశాల ప్రకారం నిందితులను రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

గార్ల: మండలంలోని పాతపోచారం గ్రామానికి చెందిన కొప్పుల ఉప్పలయ్య ఈనెల 18న ఖమ్మం సీఎం కేసీఆర్ సభకు వెళ్లి నేటి వరకు ఇంటికి రాలే దని కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. ఖమ్మం వెళ్లి అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండ లం గూడూరుపాడులో నివాసం ఉంటున్న కూ తురు ఇంట్లో ఒక రోజు ఉండి, ఇంటికి వెళ్తున్నా నని చెప్పి బయలుదేరాడు. ఇప్పటి వరకు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు స్టేషన్‌లో సమాచారం ఇచ్చారు. ఆచూకీ తెలిసిన వారు 63003 94128 నంబర్‌కు సమా చారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



మహబూబాబాద్ రూరల్ : స్వయంపాలనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కురవి : ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



దంతాలపల్లిలో..

మహబూబాబాద్ అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, డీఈఓగా వ్యవహరిం చారు. పాఠశాల హెచ్‌ఎం కోట కనకయ్య, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

కురవి : మండలంలోని రాజోలు జెడ్పీ హైస్కూల్‌లో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డీఈఓగా సంకు ప్రవళిక, హెచ్‌ఎం గా మూడ్ సంగీత, అటెండర్లుగా కుర్రి లోకేష్, బానుప్రకాశ్ వ్యవహరించారు. కార్యక్రమంలో హె చ్‌ఎం వి.బాలోజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు బొ బ్బిలి వెంకన్న అన్నారు. మండలంలోని కుమ్మరికుం ట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. హెచ్‌ఎంగా అరుణ్‌కుమార్, డీఈఓగా మల్లికార్జున్, ఎంఈఓగా శివ వ్యవహరించారు. ప్రతిభ కన బరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ : పేదలకు అండ సీఎం రిలీఫ్‌ఫం డ్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రూ 6,75, 500 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ 24 మం ది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీలో వర్తించని వ్యాధుల కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు. గూడూర్, కేసముద్రం మండలాలకు చెం దిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో నాయకులు గద్దె రవి, గోగుల రాజు. కృ ష్ణారెడ్డి, సురేందర్, రమేష్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

సంక్షిప్త సమాచారం

పేదబిడ్డల విద్యకు చేయూతనందించాలి



పెద్దవంగర: పేద బిడ్డల విద్యకు చేయూతనందిం చాలని సర్పంచ్ కేతిరెడ్డి దీపిక అన్నారు. శనివారం మండలంలోని బొమ్మకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో పదో తరగతి విద్యార్థులకు ఆమె అల్పా హారం అందించారు. రోటరీ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడులు అందించారు. ఉత్తమ జీపీఏ సాధిస్తే ప్రోత్సాహక నగదు అం దిస్తామని ప్రకటించారు.

వీఓఏల వేతనాలు పెంచాలి

మహబూబాబాద్ రూరల్ : డీఆర్‌డీఏ, సెర్ప్, ఐకేపీ లో పని చేస్తున్న వీఓఏల వేతనాలు పెంచాలని కోరుతూ మహాలక్ష్మి మండల సమాఖ్య ఏపీఎం తి లక్‌కు శనివారం వీఓఏల సంఘం మండల కమి టీ అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి, కార్యదర్శి పా వని, కోశాధికారి రోజా వినతిపత్రం అందజేశా రు. కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలి

నెహ్రూసెంటర్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో కనీస మద్దతు చట్టాన్ని అమలు చేయాలని వామ పక్ష రైతు సంఘాల నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో శనివారం రైతుల సంఘాల సమావేశం నిర్వహిం చారు. నాయకులు మాట్లాడుతూ రైతులు పండిం చిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



కేసముద్రం: ఇనుగుర్తికి చెందిన గుజ్జునూరి రవళి అనే పేద విద్యార్థినికి అమ్మనాన్న చారిటబుల్ ట్ర స్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గంజి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్స్ పరీక్ష లకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు. ప్రతిభ కనబరిచే ప్రతి పేదవిద్యార్థికి తమవంతు సేవ చేసేందుకు, ట్రస్టు అందుబాటు లో ఉంటుందన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు: మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీలో పనిచేసే కిం ది స్థాయి కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కేసముద్రం సీపీఐ కార్య దర్శి చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు. మండలం లోని తీగలవేణి శివారు మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీ వద్ద కిందిస్థాయి కార్మికులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి వారి సమస్యలు పరిష్కరించాలని మద్దతు పలికారు.

ఫొటోగ్రాఫర్ల మృతికి సంతాపం

డోర్నకల్ : ఇల్లెందు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా శనివారం స్థానిక ఫొటోగ్రాఫర్లు వారి మృతికి సంతాపం తెలిపారు. మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చి మృతులకు శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు. అసోసియేషన్ జిల్లా నాయకులు పోటు శేఖర్, కలిపాక పుల్లారావు, సత్యనారాయణ, విజయభాస్కర్ సంతాపం తెలిపారు.

అల్పాహారానికి విరాళం అందజేత

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని కం బాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో గ్రామస్తుడైన ఎర్రంరెడ్డి రంగారెడ్డి రూ. 3 వేలు ఆర్థికసాయాన్ని శనివారం పదో తరగతి విద్యా ర్థుల అల్పాహారానికి విరాళంగా అందజేశారు. అ దే విధంగా పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు రూ. 12 వేల నగదును, విద్యార్థుల తల్లిదండ్రులు రూ. 3 వేల నగదును అందజేశారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మరిపెడ : స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో వాస వీక్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మండల అధ్యక్షుడు ఉప్పల రాంబాబు ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని జిల్లా గంథాలయ సంస్థ చైర్మన్ గు డిపుడి నవీన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సెక్రటరీ గగ్రెపెల్లి వెంకన్న, ట్రెజరర్ శ్రీరంగం శ్రీనివాస రావు, నాగేశ్వరరావు, సురేష్, భరత్, శ్రీనివాస్, నాగయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సేవ చేసే అవకాశం కల్పించండి

డోర్నకల్ : మహబూబాబాద్ వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ పదవికి తనను ఎంపిక చేసి రైతులకు సేవ చేసే అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ పట్ట ణ కార్యదర్శి కొత్త రాంబాబు కోరారు. చైర్మన్‌గా తనను ఎంపిక చేయాలని కోరుతూ పలువురు వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు సంతకాలు చేసిన వినతిపత్రాలను శనివారం ఎమ్మెల్యే రెడ్యా నాయక్, ఎంపీ కవితను కలిసి అందించారు.

అనాథ పిల్లలను ఆదుకోవాలి

మహబూబాబాద్: అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని అందుకు తగిన చర్యలు చేపట్టా లని ఎంసీపీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య డిమాండ్ చేశారు. ఎంసీపీ, ఎమ్మార్పీఎస్, వీహెచ్ పీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపీ క్యాం పు కార్యాలయంలో ఎంపీ మాలోతు కవి తకు నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ పిల్ల ల కోసం జిల్లాలో రెసిడెన్షియల్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, పాషా, వెంకటమ్మ తదితరు లు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రిని నిర్మించాలి

మరిపెడ: మండల కేంద్రంలో వంద పడకల ఆస్ప త్రిని నిర్మించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లూ సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానికంగా శనివారం జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మరిపెడను రెవెన్యూ కేంద్రంగా మార్చి కోర్టు, పోలీస్‌డివిజన్ కేంద్రాన్ని, డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆ కుల రాజు , అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యద ర్శి సరోజ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో ఇన్‌చార్జ్ జిల్లా సంక్షేమాధికారి నర్మదకు మార్చి 1, 2, 3 తేదీల్లో నిర్వహించే సమ్మె నోటీస్‌తో పాటు సమస్యలపై వినతిపత్రం అందచే శారు. కార్యక్రమంలో ఇందిరా, వసంత, తదితరు లు పాల్గొన్నారు.

ట్యూటర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నెహ్రూసెంటర్ : మానుకోట ప్రభుత్వ వైద్యకళాశా లకు మంజూరు చేయబడిన 14 ట్యూటర్ పోస్టు లను కాంట్రాక్టు పద్ధతిపై జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా వివిధ శాఖల్లో నియామకం చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటే శ్వర్లు శనివారం తెలిపారు. అటానమీ డిపార్ట్‌మెం ట్‌కు 3 పోస్టులు, ఫిజియాలజీ డిపార్ట్‌మెంట్‌కు 4 పోస్టులు, బయోకెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌కు 3 పోస్టు లు, ఫార్మాకాలజీ డిపార్ట్‌మెంట్‌కు రెండు పోస్టు లు, ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్‌కు రెండు పోస్టులు కేటాయించారన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 27న సాయంత్రం 5 లోగా సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటాలను ప్రభుత్వ వైద్య కళాశాలలో అందజేయాలని తెలిపారు.

మూఢ నమ్మకాలను ప్రోత్సహించొద్దు

డోర్నకల్: మూఢ నమ్మకాలను ప్రోత్సహించొద్దని స్థానిక ఎస్సై రవికుమార్ కోరారు. మండలంలోని తొడేళ్లగూడెంలో శనివారం మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తూ పోలీసు కళాజాత బృందం సభ్యులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా, గంజాయి విక్రయాలు, జూదంను అరిక ట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల అంజయ్య, కళాజాత బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శిబిరాలు

డోర్నకల్: డోర్నకల్, అమ్మపాలెం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతుండగా బూరుగుపా డులో మూడు రోజుల శిబిరం శనివారం ముగిసిం ది. మండలంలో మొదటి విడతగా కేవలం 1,711 కళ్లద్దాలు మాత్రమే పీహెచ్‌సీకి చేరుకున్నాయి. కొం తమందికి మాత్రమే అద్దాలు పంపిణీ చేసి మిగతా వారికి టాబ్లెట్లు, ఐయర్ డ్రాప్స్ పంపిణీ చేస్తుండ టంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మరిపెడ/చిన్నగూడూరు : ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకో వాలని మున్సిపల్ కౌన్సిలర్ పానుగోతు సుజాతవెంకన్న కోరారు. కార్యక్రమం లో బీఆర్‌ఎస్ మరిపెడ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్, రామారావు, రమేష్, మహేందర్, వెంకటరెడ్డి, ఆశ వర్కర్ పాల్గొన్నారు. చిన్న గూ డూరు పీహెచ్‌సీలో 150 మందికి పరీక్షలు నిర్వ హించారు. డాక్టర్ ప్రవీణ్, ప్రోగ్రాం ఆఫీసర్ కర్ణా కర్, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



నర్సింహులపేట: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదు ట వీధి కుక్కల దాడిలో 9 గొర్రె లు మృతి చెందగా, రెండు గొర్రె లు గాయపడటంతో శనివారం యాదవ కులస్తులు మృతి చెం దిన గొర్రెలతో ఆందోళన చేప ట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందడంతో యాదవులు దార్థికంగా నష్టపోతున్నారని, కుక్కలను గ్రామ పం చాయతీ వారు తొలిగించాలని(చంపాలని) డిమాండ్ చేశారు. అయిలయ్య, నర్సయ్య, అయిలయ్య, రమేష్, లింగన్న, ఉప్పలయ్య, శ్రీను, పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తన రకాలు ఎంచుకోవాలి

మహబూబాబాద్ రూరల్: రైతులు పంటల సాగు లో మేలైన విత్తన రకాలు ఎం చుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని మల్యాల కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ కిషోర్‌కుమార్, క్రాంతికుమార్ అన్నారు. మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవే త్తల బృందం, బయ్యారం మండల వ్యవసాయ అధికారి శనివారం గురిమిళ్ల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ.. కం ది, పెసర, మినుము, బొబ్బెర్లను యాసంగిలో రెండోపంటగా వేసుకోవా లన్నారు. అలాగే పెసర రకాలైన ఎంజీజీ 342, 351, 295 వంటి ప ల్లాకు తెగు ళ్లను తట్టుకునే రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. డాక్టర్ కిషోర్‌కు మార్ మాట్లాడుతూ.. మినుము రకాలైటువంటి పీయూ 31, ఎంబీజీ 207 మం చి నాణ్యమైన దిగుబడి అందించే రకాలను ఎంచుకోవాలని సూచించారు. బ య్యారం ఏఓ రాంజీ మాట్లాడుతూ.. ప్రథమశ్రేణి క్షేత్ర ప్రదర్శనలో భాగంగా కేవీకే శాస్త్రవేత్తలు డబ్ల్యూఆర్‌జీవీ 97 కంది రకాన్ని రైతులకు ఇచ్చారన్నారు.